19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 21 మే 2025 పేజీలు : 8

### ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే,

## కఠిన చర్యలు, పీడీ ఆక్ట్ కేసులు కూడా

◆ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్



**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మే, 20 :**ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అన్నారు.బుధవారం శుభం నగరలే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశానుసారం, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డిలు ఇసుక అక్రమ రవాణా- చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

2లో

## దేశానికి రోల్ మోడల్ భూభారతి

- ◆జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు
- ◆భూ సమస్య పరిష్కారానికి ఒక రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు
- ◆దరఖాస్తు కూడా ఉచితం జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- ◆20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం
- ◆రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 20 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లాలోని భూభారతి పైలట్ మండలం సైదాపూర్ లోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అవగాహనా సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా సైదాపూర్ మండలాన్ని పైలట్ గా ఎంపిక చేసామని, ఇప్పటివరకు ఈ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1600 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. న్యాయపరమైన సమస్యలన్నీ భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు.ధరణిలో చిన్నచిన్న పొరపాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు.ఎంతోమంది రైతులు న్యాయ స్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఐ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని

2లో

### బక్రీద్ పండుగను ప్రశాంత

## వాతావరణంలో జరుపుకోవాలి




◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని మంగళవారం హిందూ మత పెద్దలు, ముస్లిం మత పెద్దలతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టాటర్ యాక్ట్ 1977 అనుసరించి ఎవరు కూడా ఆవులను, దూడలను వధించకూడదన్నారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, స్లాటర్ హౌజ్ల దగ్గర సానిటేషన్ ను సరిగా చూడడానికి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని సరిహద్దులలో 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసిల్దార్లు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జగిత్యాల అభివృద్ధిలో

## ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి పాత్ర ఉంది

- ◆జీవన్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారు
- ◆తాను ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యేను
- ◆జగిత్యాల అభివృద్ధికే సీఎం రేవంత్రెడ్డితో కలసి పని చేస్తున్నా
- ◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల అభివృద్ధిలో ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి పాత్ర ఉందని, మాజీ మంత్రి జీవన్రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారని, తాను ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యేనని, జగిత్యాల అభివృద్ధికే సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తున్నానని,సీఎం, మంత్రులతో తనతో సన్నిహితంగా ఉండటం చూసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి అసహనం,ఆవేశంతో మాట్లాడుతున్నారన్నారు. అత్యధికసార్లు జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పుకునే జీవన్ రెడ్డి, అత్యధికసార్లు ఓడిపోయింది కూడా ఆయన్నే అని, జగిత్యాల అంటే జీవన్ రెడ్డి,

2లో

### ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు

## స్వామివారిని దర్శించుకునేలా చూడాలి

- ◆పెద్ద హనుమాన్ జయంతికి 800 మంది సిబ్బందితో పటిష్ట భద్రత
- ◆సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ
- ◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బందోబస్తును 4 సెక్టార్స్‌గా విభజించి 3 షిఫ్టుల పద్దతిన విధులు కేటాయించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావు లేకుండా,అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.సుదూర ప్రాంతాల

2లో

## కలకలం రేపిన గుప్తనిధుల తవ్వకాలు..

**-పోలీసుల అదుపులో ముగ్గురు దుండగులు, ఓ కారు స్వాధీనం...**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గంజ్ ప్రాంతంలో గుప్తనిధుల కోసం కొందరు దుండగులు తవ్వకాలు చేపట్టడం కలకలం రేపింది. సోమవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు గుప్తనిధుల కోసం ఓ ఇంట్లో మెట్ల ప్రాంతంలో మూడు అడుగుల వరకు గొయ్యి తవ్వి పసుపు, కుంకుమ,నిమ్మకాయలు పెట్టి,దీపాలు వెలిగించడంతో స్థానికులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నారనే సమాచారం రావడంతో జగిత్యాల పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేసుకొని విచారణ చేపట్టారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ఓ కారును స్వాధీనం చేసుకోగా, అందులో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం.

## ఫుడ్ సెఫ్టీ అధికారుల తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పికప్ పాయింట్ బేకరిలో మంగళవారం ఓ వినియోగదారుడు కొనుగోలు చేసిన బ్రేడ్ ప్యాకెట్ లో ఫంగస్ రావడంతో సదరు వినియోగదారుడు ఫుడ్ సెఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన ఫుడ్సెఫ్టీ ఇన్స్పెక్టర్ అనూష మంగళవారం సాయంత్రం పికప్ పాయింట్ బేకరిలో తనిఖీలు చేపట్టారు. ప్యాకింగ్పై వ్యాలిడిటి ఉన్న బ్రెడ్ పై ఫంగస్ రావడంతో స్టాక్ను సీజ్ చేసి, శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు తరలించినట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు.

## ధర్మపురిలో భక్తుల రద్దీ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 20 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. వైశాఖమాసం సందర్భంగా అదేవిధంగా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాలకు వెళ్లిన వేలాది మంది భక్తులు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించడానికి తరలి వచ్చారు. పవిత్రమైన గోదావరి నదిలో పుణ్య స్థానం ఆచరించి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధాలయాల్లో బారులు తీరి స్వామివార్లను దర్శించుకున్నారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్,అధికారులు భక్తులకు ఏర్పాట్లు పరిశీలించారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే, కఠిన చర్యలు, పీడీ ఆక్ట్ కేసులు కూడా

**మొదటి పేజీ తరువాయి...** ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు.ఆ తరువాత గతంలో ట్రాక్ట ర్స్ లలో ఇసుక అక్రమ రవాణా చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన చేగూర్తి మరియు దుర్శేడ్ గ్రామస్తులు నలుగురిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచి ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

# దేశానికి రోల్ మోడల్ భూభారతి

**మొదటి పేజీ తరువాయి...**వివరించారు.భూభారతిలో భాగంగా భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోనే సర్వే చేయించి ఆ మ్యాప్ ను పాస్ పుస్తకాలలో అప్లోడ్ చేస్తామని వివరించారు. ఈ మ్యాప్ వల్ల భావి తరాలకు ఇబ్బందులు ఉండబోవని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 6000 మంది సర్వేయర్లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000 కి పెంచుతున్నామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. ప్రతి భూమికి భూధార్ నెంబర్ వస్తుందని తెలిపారు.జూన్ 2 నుండి తహసీల్దార్ స్థాయి అధికారులు ప్రతి గ్రామానికి వస్తారని, భూ సమస్యల దరఖాస్తులు వారికి అందించాలని తెలిపారు. ఒక్క రూపాయి ఫీజు కూడా ఎవరికీ చెల్లించాల్సిన పనిలేదని, శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. దరఖాస్తు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు.నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య తయారుచేసిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ధరణి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని వివరించారు. ఈ చట్టంలో అప్పీలుకు అవకాశం ఉన్నందున అధికారి న్యాయం చేయలేదని భావిస్తే పై స్థాయి అధికారులకు, సీసీఎల్ఏ కి అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు ఈ చట్టంలో అవకాశం ఉందని, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని తెలిపారు.ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఇండ్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ఈ లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. అప్పుల భారం ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా సన్న బియ్యం, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరిజల వికాసం వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పోడు, ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ జూన్ 2న పట్టాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# జగిత్యాల అభివృద్ధిలో ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి పాత్ర ఉంది

**మొదటి పేజీ తరువాయి...**జీవన్రెడ్డి అంటే జగిత్యాల చెప్పుకుంటున్నారని, జగిత్యాల అభివృద్ధి లో జగిత్యాల నుండి ప్రాతినిత్యం వహిం చిన ప్రతి ఒక్కరి ప్రజాప్రతినిధుల పాత్ర ఉందన్నారు. జీవన్ రెడ్డి కుటుంబ రాజకీయాన్ని ప్రోత్సహించి,ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకుండా చేశారని, 2019లో పార్లమెంట్ ఎన్నికల సమ యంలో బిజెపి ఎంపి అభ్యర్థి అయిన ధర్మపురి అర్వింద్కు మద్దతు ఇచ్చానని మీడియా ముఖంగా జీవన్ రెడ్డే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ ప్రాంత ప్రజలు జీవన్ రెడ్డికి ఎన్నడు మెజార్టీ ఇవ్వలేదని, 2014లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనకు ఇదే చివరి ఎన్నిక అని జీవన్ రెడ్డి ప్రాధేయపడితే ప్రజలు నాడు కొద్ది ఓట్లతో గెలిపించారని, 2014లో నైతిక విజయం తనదేనన్నా రు.మంత్రిగా ఉన్నప్పుడు జేఎన్టీయూను కొడిమ్యాల గుట్టల్లో, న్యాక్ సెంటర్ నూకపెల్లి గుట్టల్లో ఏర్పాటు చేశారని ,ఇప్పటికి న్యాక్ సెంటర్కు వెళ్లడానికి సరైన రహదారి లేదన్నారు.తనను భూస్వామి అని సంభోదిస్తున్నారని, తాను,తన కుటుంబం ఏనాడు ఆరాచకాలు చేయలేదని, తమను ఎవరు చంపలేదని, తాము ఊరు విడిచి వెళ్లలేదన్నారు. సోషల్ మీడియాలో తనపై జీవన్రెడ్డి అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని,ఇకనుండి ఇలాంటివి సహించేలేదన్నారు.ఇకనైనా మాజీ మంత్రి జీవన్ రెడ్డిఅసహనం, ఆవేశంతో మాట్లాడకుండా, హుందా తనంతో రాష్ట్ర, దేశాభివృద్ధికి సలహాలు ఇవ్వాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ల గిరి నాగభూషణం. ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు దామోదర్రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గుర్రాల రాజేందర్ రెడ్డి, నక్కల రవీందర్రెడ్డి, గోలి శ్రీనివాస్, ముస్కు నారాయణ రెడ్డి, సొల్లు సురేందర్, ప్రవీణ్, గంగాసాగర్, నవీన్,మహేష్, భిక్షపతి, శరత్రావు, మోఖీద్, వంశీ, బాబు, ఏజాస్, శ్రీనివాస్, రవి శంకర్, శేఖర్, శ్రీకాంత్, అంజన్న, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకునేలా చూడాలి



**మొదటి పేజీ తరువాయి...** నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం,మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు..**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలి. హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకట రమణ, రాములు, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సిఐలు రవి ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు,వివిధ జిల్లాలకు చెందిన సిఐలు, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యధేచ్ఛగా హుక్కా వినియోగం



**-పట్టించుకోని పోలీస్ అధికారులు**

**-తెలంగాణ రాష్ట్రంలో హుక్కా నిషేధం ఉన్నప్పటికీ మామిడి మార్కెట్లో బహిరంగంగా హుక్కా తాగుతున్న ఇతర రాష్ట్ర వాసులు**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మే, 20 :** జగిత్యాల జిల్లా చల్ గల్ మామిడి మార్కెట్ లో యధేచ్ఛగా హుక్కా తాగుతూ చిందులు వేస్తున్నారు. ప్రభుత్వం హుక్కాను నిషేధించిన జగిత్యాలలో మాత్రం హుక్కా యధేచ్ఛగా బహిరంగంగానే తాగుతున్నరు.. చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.. జగిత్యాల మామిడి మార్కెట్ లో వివిధ రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో కూలీలు ఉపాధి నిమిత్తం వచ్చి మార్కెట్ పరిసరా ప్రాంతాల్లో యధేచ్ఛగా హుక్కా తాగుతూ ఇతరులకు అలవాటు చేస్తున్నట్లు తెలిసింది. వీరంతా హర్యానా రాష్ట్రానికి చెందినవారుగా తెలిపారు. వారు తాగటమే కాకుండా మా రాష్ట్రంలో పోలీసులే తాగుతారు అంటూ మ్యాంగో మార్కెట్లో బహిరంగంగానే తాగుతున్నారు.. పోలీసులు స్పందించి హుక్కా తాగుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మౌలిక భాష ,గణిత సామర్థ్యాలను

# పెంపొందిచటానికి కృషి చెయ్యాలి

**-ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మధు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** మౌలిక భాష ,గణిత సామర్థ్యాలను పెంపొందిచటానికీ కృషి చెయ్యాలని ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మధు అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మండల స్థాయి ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రం ను మంగళవారం ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మధు ప్రారంభించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో మౌలిక భాష , గణిత సామర్థ్యాలను పెంపొందింప చేయటానికి కృషి చేయాలని అలాగే శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను తరగతి గది వరకు తీసుకెళ్లి విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధి పెంపొందించే విధంగా నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు అందే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు , రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ ,వెంకటేశ్వరరావు ,రఘునాథ్, శ్రీధర్, శివకుమార్, కృష్ణంరాజు, వేణు, విశాల్ , ఎమ్మార్సీ సిబ్బంది కార్తీక్ ,విజయ్ దితరులు పాల్గొన్నారు.

# రాయితీ పైన జీలుగు విత్తనాలు రైతులు తీసుకోవాలి

**-యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** రాయితీ పైన జీలుగు విత్తనాల రైతులు తిసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. సహకారసఘం అధ్వర్యంలో వేములకుర్తి గ్రామంలోని సహకారసంఘం కార్యలయం లో 50% రాయితీ పైన జిలుగు విత్తనాల పంపిణీ స్థానిక రైతులు, నాయకుల తో కలిసి పంపిణీ పారంభించారు.ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నయని కావలిసిన రైతులు పట్టదర్ పాస్బుక్ , ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకుని తమ తమ ఎఇఓ వద్ద పర్మిట్ పొంది జిలుగు విత్తనాలు తీసుకోవాలని 30కేజీ జిలుగు బస్త పుర్తి ధర రుపాయలు 4174 సబ్సిడీ తో రైతు చెల్లించాల్సిన ధర రుపాయలు 2137 చెల్లిచలన్నారు.ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని ఎఓ సుచించారు.పంపిణీ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,నాయకులు దేశెట్టి రాజరెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, రాధరపు దేవదాస్,పోతరాజు శివరాజం,ఎడిపెల్లి శ్రీనివాస్, తరి రామనుజం వ్యవసాయ విస్తరణ అదికారి రవళిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 20 :** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ రాబోయే వర్షాకాలం దృశ్య ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులను పరిశీలించి నారు కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృశ్య చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నందున ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందని మరియు ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలువడే చెత్తను మురికి కాలువలో వేయవద్దని చెత్త వేసినచో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయి దోమలు వ్యాప్తి చెంది అవి మనకు కుట్టడం వలన అనారోగ్యం పాలవుతు హాస్పిటల్లో ఖర్చు చేయాల్సి వస్తున్నదని ప్రజలు గ్రహించి మురికి కాల్వలో గాని రోడ్లపై గాని చెత్త వేయరాదని తెలిపినారు ప్రజలు సహకరిస్తేనే మెట్ పల్లి పట్టణం స్వచ్ఛ పట్టణంగా మరియు పరిశుభ్రంగా ఉంటుందని తెలిపినారు.ఇన్చార్జి సాని టరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నిజాం, అశోక్,నరేష్, పాల్గొన్నారు.



# ఎల్ వీ ఆర్ లక్కీ డిప్ విజేతలకు పట్టు చీరలు




**చురకలు ప్రతినిధి,జగిత్యాల మే 20 :** జగిత్యాల పట్టణంలో ఎల్వీఆర్ షాపింగ్ మాల్ లో నిర్వహిస్తున్న మహాలక్ష్మి లక్కీ డిప్ లో విజేతలైన మహిళలకు మంగళవారం నిర్వహకులు కిరీటంతో సత్కరించి పట్టు చీరలు అందజేసి సన్మానించారు.జగిత్యాల పట్టణంలో సకుటుంబ వస్త్ర ప్రపంచంలో సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ లని ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెచ్చి కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్న ఎల్ వీ ఆర్ షాపింగ్ మాల్ లో ఈ నెల మే 1 నుండి 15 వరకు షాపింగ్ చేసిన మహిళామణులకు మాల్ యాజమాన్యం మహాలక్ష్మి లక్కీ డ్రా డిప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈనెల 1 నుండి 15 వ తేదీ లోపు షాపింగ్ చేసి లక్కీ డిప్ లో రోజుకొక పట్టు చీరను గెలుపొందిన సుమారు 15 మంది మహిళలకి ఎల్ వీ ఆర్ షాపింగ్ మాల్ నిర్వాహకులు కిరీటంతో సత్కరించి పట్టు చీరలను అందజేశారు. పట్టు చీరలు గెలుచుకున్న శైలజ, రజిత, నేహా, తిరుమల, అస్మిత, ఈశ్వరి, రంజిత, లహరిక, అన్విత, లావణ్య, జ్యోతి, సునీత, సుప్రియ మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎల్ వీ ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇబ్రహింపట్నం ఇంచార్జి తహసీల్దార్‌గా ప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఇంచార్జీ తహశీల్దార్ గా ప్రసాద్ మంగళవారం భాధ్యతలు స్వికరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ జి ప్రసాద్ నిజామాబాద్ జిల్లా కు బదిలీ కాగ ,ఇబ్రహింపట్నం డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తున్న ప్రసాద్ కు తహసీల్దార్ గా భాధ్యతలు అప్పగించారు.

## బదిలీపైన వెలుతున్న తహసీల్దార్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో తహశీల్దార్ గా జి ప్రసాద్ పనిచేసి మంగళవారం బధిపైన వెలుతున్న సందర్భంగా రైతు వేదికలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పలు శాఖ లకు చెందిన అదికారులు, పలు గ్రామల నాయకులు తహశీల్దార్ ప్రసాద్ ను శాలువ పులమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్, ఇంచార్జీ తహశీల్దార్ ప్రసాద్, పలుగ్రామల నాయకులు, పలుశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు గంగసాగర్‌కి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కేంద్ర రాజ్యాంగ సవరణల రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ కమిటీ సభ్యులు గా ఎన్నికైన పిల్లల వైద్యనిపుణులు జంగిలి గంగసాగర్ ను మంగళవారం ఇబ్రహింపట్నం మండలం నాయకులు శాలువా పులామాలలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ ,మాజీ సర్పంచ్ సంఘం సాగర్ ,నాయకులు పెంట లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 20 :** జగిత్యాల జిల్లా మాజీ జడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావు తండ్రి సురేందర్ రావు బ్రెయిన్ స్ట్రోక్ హైద్రాబాద్లోని ఓ ఆస్పత్రిలో చికిత్స, పొందుతుండగా మంగళవారం ఆయనను కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ పరామర్శించారు. ఈ సందర్భంగా సురేందర్రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, నాయకులు అయిలవేణి సాయికుమార్ తదితరులున్నారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి

**-అధికారులకు ఏఐటీయూసీ వినతి**



**చురకలు విలేకరి, జగిత్యాల మే 20 :** శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించు కున్న 29 కార్మిక చట్టాలను యధా విధంగా అమలు చేయాలని ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రంలు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టి అనంతరం వినతిపత్రం కలెక్టరేట్లో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటీష్ పాలనలో స్వతంత్ర పోరాటమునకు ముందు నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా అమలు చేయటానికి బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు.నాలుగు లేబర్ కోడులు వల్ల ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటలు కార్మికులు ఉద్యోగులు పనిచేయవలసి ఉంటుందన్నారు. అసంఘటితరంగ కార్మికులైన బీడీ, అంగన్వాడి, ఆశ, హమాలి,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు లేదని సమాన పనికి సమాన వేతనం లేదని కేంద్ర ప్రభుత్వం వీరిని స్కీం వర్కర్లను గుర్తించడం లేదని సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.సమస్య లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంఘాలు, ఆల్ ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె మే 20న తలపెట్టినట్లు వారు తెలిపారు.కాశ్మీర్లో టూరిస్టులపై, అమాయక ప్రజలను ఉగ్రవాదులు దాడి చేసి చంపడం వలన మన సైనిక దళాలు యుద్ధ వాతావరణం బార్డర్లో నెలకొన్న దృష్ట్యా శాంతి వాతావరణం చర్చలు జరుగుతున్న సమయంలో కేంద్రంలోని కార్మిక సంఘాలు చర్చించి ఈ సమ్మె తిరిగి జూలై 9న చేపడతా మని నిర్ణయించినట్లు తెలిపారు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని రాములు, ముక్రంలు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం తరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేతలు ఇరుగురాల భూమేశ్వర్, వెన్న మహేష్, రామిల్ల రాంబాబు,మును గూరు హనుమంతు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అరాచక పాలన సాగింది



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 20 :** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ధర్మపురిలో అరాచక పాలన జరిగిందని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,జిల్లా నాయకులు చిలుముల, లక్ష్మణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,మాజీ కౌన్సిలర్ వేముల నాగలక్ష్మిలు మాట్లాడుతూ ధర్మపురిలో రోడ్డు వెడల్పు లు భాగంగా తమ అనుకూలంగా ఉన్నవారికి ఒకరకంగా అనుకూలంగా లేనివారు ఒకరకంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లను కక్ష గట్టి కూల్చివేసే విధంగా అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు.మేము అధికారు లకు వచ్చి 15 నెలల గడుస్తున్న అభివృద్ధి జరగలేదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారని, తమకు సమయం ఇస్తే ధర్మపురిని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామ న్నారు. బిఆర్ఎస్ పాలనలో మా నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టే విధంగా పోలీస్ అధికారులతో కేసులు పెట్టించి నాయకులను కొట్టించారని పేర్కొన్నారు. ఓ నాయకుడు అధికారుల ముందు కూర్చొని కొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో అద్లూరి లక్ష్మణ్ కుమార్ బంధువులపై దాడి చేయించే విదంగా యువకుల రెచ్చగొట్టి ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాటి నుండి ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారంగా వారికి గౌరవం ఇస్తూ వస్తున్నామని గతంలో చాలా సందర్భాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను బిఆర్ఎస్ నాయకులు అవమానపరిచారని ఆరోపించారు. తమ నాయకుడు లక్ష్మణ్ కుమార్ పార్టీలకు అతీతంగా పనిచేస్తు న్నారు ఏ పార్టీ వారు వచ్చినా వారికి పనులు చేస్తున్నారు.బిసి మహిళా అని సానుభూతి వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచ్ మరియు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ను మీరు మీ నాయకులు చైర్మన్ పదవి ఊడగొట్టేందుకు ప్రయత్నం నిజం కాదా, రాష్ట్రంలో పదవిలో ఉండగా చెక్ పవర్ పోయిన ఏకైక సర్పంచ్ మీరు కదా అని గుర్తు చేశారు.క్యాంపు కార్యాలయంలో ప్రజలందరికి సంబంధించినది ఎవరైనా రావచ్చు సమస్యలు పరిష్కరించు కోవచ్చునని ఎల్ఓసి తమ నాయకుడు పార్టీలకు అతీతంగా ఇచ్చారంటే దాన్ని వక్రీకరించి సానుభూతి పొందేలా మాట్లాడుతున్నారు. మీరు ధర్మపురిలో చేసిన అభివృద్ధి పైన చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,సింహారాజు ప్రసాద్,అప్పం తిరుపతి, రాందేని మోగిలి,సిపతి సత్యనారాయణ, అయ్యోరి మహేష్,స్తంభం కాడి గణేష్,ముత్తినేని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల జాతర రజతోత్సవ**

# సంబురాలను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 20 :** జర్నలిస్టుల జాతర రజతోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపు కుందామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు. జగిత్యాల జిల్లాలో మెట్ పల్లి లో జర్నలిస్టుల జాతర పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ ఏర్పడి 25 ఏళ్ల పూర్తి అవుతున్నందున హైదరా బాద్లో నిర్వహించే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించిందని అన్నారు.ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు.యూని యన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తి సందర్భం గా హైదరాబాద్ లో జర్నలిస్టుల జాతర నిర్వహిస్తున్నామని,ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవు తారన్నారు. ఈ జాతరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈసమావేశంలో టీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శికారి రామ కృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, లక్కం మల్లేష్,నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయానికి 2079 ఫీట్ల మ్యాట్ బహుకరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 20 :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ ప్రాంతం చెందిన పలువురు స్నేహితులు మ్యాట్ ను బహుకరించారు. రూపాయల 2.5 లక్షలతో కొనుగోలు చేసిన 2079 ఫీట్ల మ్యాట్ ను సోమవారం సాయంత్రం ఆలయ ఈవో శ్రీకాంత్ రావుకు అందజేశారు. ఇటీవల కొండగట్టు దర్శనం భక్తుల ఇబ్బందులను దృష్ట్యా మ్యాట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డీఈ రఘునందన్, మ్యాట్ దోనర్లు వెంకట సాయినాథ్, వరుణ్, రాజేశ్, పురుషోత్తం రెడ్డి, వెంకట్ నాయక్, కరీంనగర్ మాజీ కోఆప్షన్ మెంబర్ జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 20 :** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ. 38,04,408 విలువ గల చెక్కులను మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, తనిగరపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, సతీష్ రెడ్డి,కట్కం వినయ్, బివి రమణ పటేల్, శ్రీకోటి శ్రీకాంత్, నక్క అనిల్, ఎండి ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలాండ్లో జగిత్యాల జిల్లా వాసి మృతి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మనోజ్ గౌడ్ (29) అనే యువకుడు ఈనెల 12న పోలండ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు.జీవనోపాధి కోసం పోలాండ్ దేశం వెళ్లిన మనోజ్ ఉదయం ఫుట్ పాత్ మార్గంలో నడుస్తున్న సమయంలో వేగంగా వెనుక నుండి వస్తున్న వోల్వో కారు అనుహ్యంగా అదుపుతప్పి ఫుట్ పాత్ మార్గం నుండి వెళ్తున్నా పాదచారుల మీదికి దూసుకపోగా మనోజ్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం ఈ నెల 20 తారీఖున పోలాండ్ రాజధాని వార్సా నుంచి కతర్ ఎయిర్వేస్ ద్వారా దోహా మీదుగా బుధవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయం చేరుతుంది. మంగళవారం కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా రాష్ట్ర ఎన్.ఆర్.ఐ.అడ్వైసరి కమిటీ సభ్యులు స్వదేశ్ కు సమాచారం అందించారు.దీనితో వారు పూర్తి సమాచారం సాధారణ పరిపాలనా విభాగానికి ఇమెయిల్ ద్వారా చేరవేసి ప్రభుత్వ ఉచిత అంబులెన్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.రేపు మనోజ్ గౌడ్ అంతిమ యాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్.ఆర్.ఐ. అడ్వైజరీ కమిటి గౌరవ సభ్యులుగా ఉన్న మేడిపల్లి సత్యం పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

# రాయితీపై పచ్చి రొట్టే విత్తనాలు పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 20 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఖరీఫ్ సీజన్‌కు గాను పచ్చిరొట్టే విత్తనాలు రాయితీపై అందజేస్తున్నామని ఏఎం సి చైర్మన్ షేక్ సాబేరా బేగంగౌస్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య గ్రామఐక్య మహిళ సంఘం అద్యక్షురాలు బుర్రవేణి ప్రమీల,విఓఏ ఆడేపు శోభ ఆధ్వర్యంలో కోరుట్లపేట గ్రామంలోని బాగ్యశ్రీ గ్రామీణ మహిళా సంఘం అధ్యక్షురాలు లతా సిఏ వనజ ఆధ్వర్యంలో మంగళవారం 50శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాల సంచులను ఏ ఏం సి చైర్మన్ షేక్ సాబేరా బేగం వైస్ ప్రెసిడెంట్



గుండాడి రాంరెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి , సెస్ డైరెక్టర్ వరస కృష్ణహారిలు పంపిణీ చేశారు.మహిళా స్వసక్తి సంఘాల ఆధ్వర్యంలో వీటిని రైతులకు అందు బాటులో ఉంచినట్లు ఆమే పేర్కొ న్నారు.30 కిలోల పచ్చి రొట్టె సంచి ఒక్కంటికి సబ్సిడీపై 2137 రూపాయ లకు రైతులకు అందజేయడం జరుగు తుందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను వెదజల్లిన అనంతరం 40రోజుల తర్వాత భూమిలో కలియదున్నాలని చెప్పారు.భూమిలో ఈ పైరు కుళ్లి భూసారాన్ని పెంచుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ద్వారా అందించబడే విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానంధం,ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్,గంట బుచ్చాగౌడ్ , నాయకులు బందారిబాల్ రెడ్డి ,గంట ఆంజనేయులు గౌడ్, రావుల లింగారెడ్డి, రైతులు పారిపెల్లి సంజీవ్ రెడ్డి, యమగోండ కిష్టారెడ్డి,తిరుపతి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

# షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధి కోసం సహకారం అందించండి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన దర్గా కమిటీ పాలకవర్గం**

**చురకలు ప్రతినిధి,తిమ్మాపూర్, మే 20 :** నగర శివారులోని కేబుల్ బ్రిడ్జి పక్కన, 8వ డివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధి కోసం ఎల్లవేళలా తమకు అండగా ఉండి, సహాయ సహకారాలను అందించాలని, దర్గా అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులను కేటాయించాలని,దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్ అలీ ఆధ్వర్యంలో మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద



పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువా తో ఎమ్మెల్యేను సన్మానించారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అండదండల తో హజరత్ షేర్ అలిబాబా నూతన దర్గా కమిటీ ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే సత్యనారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిధుల కేటాయింపుకై కృషి చేస్తానన్నారు. దర్గా నుండి కేబుల్ బ్రిడ్జి రోడ్డుకు అనుసంధానంగా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తానని, దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు మంజూరు చేయిస్తానని, మిగతా అభివృద్ధి పనులను గుర్తించి వాటిని సైతం మంజూరు చేయించి పూర్తి చేసే విధంగా ప్రత్యేకమైన ప్రణాళికతో కార్యచరణ రూపొందించేలా అధికారులను ఆదేశిస్తారని చెప్పారు. తమ కమిటీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు దర్గా కమిటీ పాలకవర్గం చేసిన పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో షేర్ అలీ బాబా దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి నదీముద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి.ఇర్ఫాన్ మొహియుద్దీన్, ఆయుబ్ ఖాన్, జాయింట్ సెక్రటరీలు మీర్జా యూసుఫ్ బేగ్, ఎండి. సలీం, కోశాధికారి అలీ, అడ్వైజర్లు మౌలానా అలీముద్దీన్ నిజామి, లయిఖ్ ఎంఎ సలాం, సభ్యులు ఫహీం, ముసా తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన బిజెపి నాయకులు

**-మే 22న జరిగే " హిందూ ఏక్త యాత్ర" ను విజయవంతం చేయండి**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 20 :** హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న " హిందూ ఏక్తాయాత్ర ఏర్పాట్ల ను మంగళవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్ వద్ద బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలకు ఏక్తాయాత్ర పై పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే హిందూ ఏక్తాయాత్రను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా,హిందూ బంధువులు అందరూ,యువత మహిళలు హిందూ ఏక్తాయాత్రకు తరలిరాను న్నారని తెలిపారు.ప్రప్రదమంగా కరీంనగర్లో 13 సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు,ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు.ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి,ఐక్యతకు దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు.హిందూ ఏక్తా యాత్ర మరింతవైభవంగా నిర్వహించడా నికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు




గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా యాత్ర కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , బండ రమణారెడ్డి, దండు కొమరయ్య, మాజీ కార్పొరేటర్లు పెద్దపల్లి జితేందర్, వంగల పవన్, సతీష్ , దుర్శెట్టి అనూప్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ , అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, లడ్డు ముందాడా, చిట్టి కరుణాకర్ , అడిచెర్ల రాజు, తనకు సాయి , అవదుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 28న తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

**-భారీగా తరలి రావాలని పిలుపు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మే 20 :** ఈనెల 28న బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి, చెన్నూర్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బానుప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బింగి రాజు, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దబ్బెడ చంద్రకళ, రాష్ట్ర కార్యదర్శి అనుముల కళావతి, లలిత ఠాగూర్, కర్నాటి సీత, వివిధ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, దామ సదయ్య, చర్లపెల్లి సురేష్ గౌడ్, పలకల నరసింహారెడ్డి, బూర్ల ధనుంజయ్, గర్రెపెల్లి సుధాకర్, మూల మల్లేశం, ముప్పాల కృష్ణ , కలవేన బాలమల్లు, మల్యాల శంకర్, రాజ్వీర్ గౌడ్, పత్తి తిరుపతిరెడ్డి, పుప్పాల శ్రీనివాస్, కల్వల శంకర్, ఎండి కతీజ, మద్దెల సంజీవ్, మాదారపు వేణుగోపాల్, యాదగిరి ఓదెలు, గర్రెపల్లి రాజు, కలవల నాగరాజు, నగరం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఉన్నతాధికారులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20 :** వీర్నపల్లి మండలం కంచర్ల పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు.కంచర్ల గ్రామంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా విధులు నిర్వహించినందుకు గాను సస్పెండ్ చేసినట్లు సమాచారం.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక మే 20 :** వీణవంకమండలానికి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రజిత ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కరీంనగర్ జిల్లా మాజీ ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు నాగిడి.సంజీవరెడ్డి, ఘన్ముక్ల పిఎసిఎస్ డైరెక్టర్ కట్కూరి.మధుసూధన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 20 :** కమాన్ పూర్ గ్రామ హనుమాన్ సేవా సమితి నూతన కమిటీ నియామకం ఏకగ్రీవంగా జరి గింది. గౌరవ అధ్యక్షులుగా చిర్ర సత్యం, అధ్యక్షు లుగా సూద్దాల కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులుగా దేవునూరి చంద్రమౌళి, కమ్మగోని అనిల్ గౌడ్, కోశాధికారిగా సంగెం శ్రీనివాస్, కార్యదర్శిగా తాటికొండ లింగచారి, కాంపెల్లి కిషోర్, ప్రచార కార్యదర్శులుగా కొమ్ము శ్రీనివాస్, కీర్తి సాయి లు నియమితులైనారు.ఈ కార్యక్రమం లో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగపెల్లి అజయ్, చిర్ర హరీష్,పొన్నం రాజు,కొమ్ము కొమురయ్య, జంగపెల్లి నాగరాజు, పోయిన విశాల్తో పాటు హనుమాన్ దీక్ష పరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో బుక్స్ అమ్మకాన్ని నిషేధించాలి**
**-అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్**
**-ఎంఈఓ కు ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 20 :** ఎల్లారెడ్డిపేట మండలంలో ఫ్రీ అడ్మిషన్ పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలపై యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరికి ఫిర్యాదు చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం చేశారని అదేవిధంగా తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యాజమాన్య మాయ మాటలను నమ్మి మోసపోవద్దు అని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులని జాయిన్ చేసి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలో విచ్చలవిడిగా ఫీజులు పెంచడం వల్ల ఫీజులు కట్టలేని విద్యార్థులను మానసిక ఒత్తిడికి చేస్తున్నారు అని అన్నారు మరియు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి అని మరియు అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల బుక్కుల అమ్మ కానీ నిషేధించాలి అని తెలియజేయడం జరిగింది ఇలాంటివి మళ్లీ మండల కేంద్రంలో పునరుద్ధీ కాకుండా చూడాలి అని కోరడం జరిగింది యధావిధిగా కొనసాగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు శంక వంశీ అజయ్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# అనాధ పిల్ల పెళ్ళికి ఆర్థిక సహాయం అందజేయడం మన విధి

**-అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం) మే 20 :** అనాధ పిల్ల పెళ్ళికి ఆర్థిక సహాయం అందజేయడం మన అందరి విధి అని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం రామగుండం తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక అనాధ ఆశ్రమంలో పెరిగిన మానస వివాహం బుధవారం నాడు ఉన్నందున డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ తరుపున అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, అంతర్గం తాసిల్దార్,మూర్ మూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా మానస వివాహం సందర్భంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భం గా ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, అంతర్గం తాసిల్దార్,మూర్ మూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతు మనం అన్నీ ఉన్నా వారికి ఆర్థిక సహాయం చేయటం గొప్పకదు ,అందరూ ఉన్నావారికి సహాయం చేయటం గొప్పకదు ఎవరు లేనికవరికి సహాయం చేసినప్పుడే మనం లేనివారికి ,పేదవారికి సహాయం చేయటం అనేది గొప్ప విషయమని అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు,అంతర్గం తాసిల్దార్, మూర్ మూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం ఆడపిల్లను అత్తరింటికి పంపడానికి సంప్రదయ పరంగా పెళ్ళికూతురుని తయారుచేసి మనగల స్నానం చేసి పెళ్ళికూతురుని పెళ్లి మండపనికి పంపించటం జరిగింది. ఈ కార్యక్రమంలోఅబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, అంతర్గం తాసిల్దార్ తూము పటేల్, అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆర్గనైజర్ సెక్రటరీ కోలా ప్రణీత్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు రాజేందర్, సురేష్ నాయక్, తబిత ఫౌండర్ వీరేందర్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ జితేందర్, సిడిపివోలు అలేఖ్యపటేల్, కవిత పుష్పలత,అంగన్వాడీ టీచర పెండ్యాల విమలా, మహిళా సంఘాల మహిళలు కందుగుల సంతోష తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శించే హక్కు పుట్ట మధుకు లేదు

**-ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ముత్తారం) మే 20 :**

మంత్రి శ్రీధర్ బాబు కుటుంబాన్ని విమర్శించే హక్కు మాజీ ఎమ్మెల్యే పుట్టమధుడు లేదని ముత్తారం మండల కాంగ్రెస్ నాయకు లు అన్నారు. ముత్తారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీ పాషా మాట్లాడుతూ పుట్ట మధు నీకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది దుదిల్ల కుటుంబం అది మర్చిపోయి మతిభ్రమించి మాట్లాడుతున్నావ్ ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు దళితుల గురించి నువ్వు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచినట్టే ఉంటుంది నీవు అధికారంలో ఉండంగా ఎంత మంది దళితులపై దాడులు జరిగినాయో అప్పుడే మర్చిపోయావా అధికారం కోల్పోయిన తర్వాత జనాలు నిన్ను మర్చిపోయిన సందర్భంలో నీవు మతిభ్రమించి మాట్లాడుతూ నేను కనీసం సోషల్ మీడియాలో నైనా ఉండాలి లేకపోతే నన్ను జనాలు మర్చిపోతారని భయంతోనే దుదిల్ల కుటుంబం పై అసత్య ఆరోపణలు చేస్తున్నావ్ ఖబర్దార్ పుట్ట మధు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీమతి శైలజ రామయ్య గత ప్రభుత్వంలోపది సంవత్సరాలు ఎంత నిబద్ధతతో పనిచేశారు ఎలాంటి చిన్న ఆరోపణ లేకుండా మహోన్నతమైన వ్యక్తిపై ఆరోపణ చేయడం నీ అవివేకం వారిని విమర్శిస్తే స్థాయి కూడా నీది కాదు. మంతిని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపు తున్న బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు ఐటీశాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రజల్లో కనుమరుగై తనని భయంతోనే మాట్లాడుతున్నావు. అలాగే మా నాయకులు శ్రీనుబాబు పై కూడా విమర్శ చేస్తున్నావ్ శ్రీను బాబు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి హాస్పటల్గాని ఇంకా ఏ అవసరా లు పడినా ఫోను చేసిన వెంటనే పను లు చేస్తున్నటువంటి మహా నాయకులు వారు కూడా ప్రజల్లో మమేకమైతున్నా రని గమనించి దుదిల్ల కుటుంబం ప్రజా సేవకు అంకితమవుతున్నారు అని తట్టుకోలేక మతిభ్రమించిన వ్యక్తిలాగా మాట్లాడుతున్న పుట్ట మధు ఇంకొకసారి దుదిల్ల కుటుంబం పై ఎలాంటి ఆరో పణ చేసిన తీవ్ర పరిమాణాలు ఉంటా యని ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తు న్నాం. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ . ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి. మాజీ సర్పంచులు రజిత రఫీ రాపల్లి రామన్న సంపత్ రావు తాటిపాముల శంకర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ మల్లెల రాజయ్య శేఖర్ ఆకుజ అశోక్ మండల రవీందర్ తోడేటి శశికుమార్, నెత్తెట్ల కిరణ్ , బత్తుల సదియూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం ప్రభాకర్ అనుప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీర్నపల్లి మండలంలోని కంచర్ల గ్రామం లో ఉచిత వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరము సందర్శన లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత గారు వీర్నపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ లో హాజరు రిజిస్టర్లు, మందుల నిలువలను పరిశీలించి అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా సూచించారు. కంచర్ల గ్రామంలోని ఉచిత వైద్య శిబిరం ను సందర్శించి సర్వే రికార్డులను, ఐ ఆర్ ఎస్ స్ప్రే ఇండ్లలో వేసిన రికార్డులను,జర వ్యాధిగ్రస్తుల నుంచి తీసుకున్న బ్లడ్ శాంపిల్స్ లను పరిశీలించి,ఈరోజు జ్వరంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు ఉచిత వైద్య శిబిరంలో నమోదు కానందున జ్వరాలు తగ్గుముఖం పట్టి నట్లుగా తెలిపారు.


## ఉపకార వేతనాల దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీ ఆఖరు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 20 :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ విద్యార్థులు 2024-25 వ విద్యా సంవత్సరమునకు ఆన్లైన్ స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ ఆఖరు అని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థిని/విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. 2024-25వ విద్యా సంవత్సరములో కళాశాల స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను ఆన్ లైన్ లో సంబంధిత డిస్ట్రిక్ట్ ఆఫీస్ కి ఫార్వార్డ్ చేయాలని, బ్యాంకు అకౌంట్స్కి ఆదార్ సీడింగ్ చేసుకోమని తెలియజేసి ఆదార్ సీడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ పాస్ వెబ్సైట్ ద్వారా (http://telanganaepass.cgg.gov.in) నందు ఆన్లైన్ స్కాలర్ షిప్లకై దరఖాస్తులు చేసుకోవాలని, సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు పేర్కొన్నారు.

## రక్తదానం చేసిన ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 20 :** పట్టణంలోని శ్రీ రిశీత్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజమ్మ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం 2 యూనిట్లు అవసరం అని ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యులు రగుల ప్రశాంత్, కోడిచెర్ల హర్షవర్ధన్ కి సమాచారం తెలుపగా ప్రశాంత్ మరియు హర్షవర్ధన్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. ప్రశాంత్ మరియు హర్షవర్ధన్ ప్రతి 3 నెలలకు ఎవరికి రక్తం అవసరం అని తెలిసినా వెంటనే స్పందించి రక్తదానం చేస్తారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన రగుల ప్రశాంత్ మరియు కోడిచెర్ల హర్షవర్ధన్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.



# ఇళ్ల స్థలాలపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

**-రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 20 :** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేసే విషయమై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. మంగళవారం జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

**ఇళ్ల స్థలాలపై కలెక్టర్కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని,ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్ల పెద్ద చెరువుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 20 :** వర్షాకాలం సమీపిస్తున్న వెల్లుల్ల పెద్ద చెరువు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని వెల్లుల్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కంతి హరికుమార్ ఆరోపించారు. మంగళవారం సంఘ సభ్యులతో కలిసి మెట్ పల్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా శిథిలావస్థకు చేరిన పెద్ద చెరువు ప్రధాన తూము,మినీ తూములను మరమ్మత్తులు చేసి వాటిని పునరుద్ధరించాలని గత కొంతకాలంగా సంబంధిత ఎస్సారెస్పీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా చలనం లేదని మండిపడ్డారు. ప్రతి సీజన్ వర్షాకాలంలో భారీగా వచ్చి చేరిన వరద నీటితో చెరువుకు గండ్లు పడి సమీపంలోని రోడ్లు, పొలాలు కోతకు గురవుతున్నాయని, గతంలో అనుబంధ గ్రామమైన మాసాయిపేట రోడ్డు పూర్తిగా కొట్టుకుపోగా, పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వందల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించే పెద్ద చెరువు పై స్థానిక మత్స్యకారులు చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్నారన్నారు. శిథిలావస్థకు చేరిన చెరువులు, కుంటలను పరిశీలించి యధావిధిగా పునరుద్ధరించాలని సీఎం ఆదేశించినా అధికారుల నుండి స్పందన లేకపోవడం విస్మయం కలిగిస్తుం దన్నారు. దీనిపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన శిథిలావస్థకు చేరిన తూములను పునరుద్ధరించి,పెద్ద చెరువు వరద నీటి ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.పాలకవర్గ కమిటీ సభ్యులు టేల రాజయ్య, మంచాల జలపతి, ధ్యావని సత్తయ్య, పోచయ్య, చిన్న రాజయ్య, పర్రె చిన్నయ్య, భానుచందర్, బొబ్బిలి శంకర్, ముంజయ, అశోక్, రాజేశ్వర్, నీలి రాజారెడ్డి, విద్యాసాగర్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 20 :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు,తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు.మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు.రానున్న రోజుల్లో మాధక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.

## కాజీపేట ఏసిపిపి ప్రశాంత్ రెడ్డిని కలిసిన ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి, కాజీపేట, మే,20 :** కాజీపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పి ప్రశాంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ బిసి ఎస్ సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి శాలువాతో పుష్పగుచ్చంతో స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తూ గతంలో జమ్మికుంట సిఐ గారు పనిచేసే హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంతో మంచి పేరు సంపాదించి జమ్మికుంట నుండి బదిలీ అయి ఏ సి పి ప్రమోషన్ పొంది మేడ్చల్ ఏసిపిగా పనిచేసే అక్కడే ఉండి ఇతర పోలీస్ శాఖలో పనిచేస్తూ సోమవారం రోజు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చేపట్టిన ఎసిపి డిఎస్పి బదిలీలలో పి ప్రశాంత్ రెడ్డి కి కాజీపేట ఏ సి పి గా బదిలీపై వచ్చిన పి ప్రశాంత్ రెడ్డికి మంగళవారం రోజు కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

## హనుమాన్ దీక్ష స్వాములకు అన్న ప్రసాదం వితరణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 20 :** స్థానిక 8వ కాలనీ హనుమాన్ దేవాలయం లో మాలధారణలో ఉన్న స్వాములకు మరియు భక్తులకు బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి పోచం దంపతులు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులకు అన్నదాన చేయడం పూర్వజన్మ సుకృతమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు గాండ్ల ధర్మపురి,8వ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, కండే సాగర్,దాసరి శ్రీనివాస్, మారేపల్లి శ్రీనివాస్,ఆకుల కుమార్ గౌడ్,లింగం నాయక్,అంకం కుమార్,నాగేందర్,పొట్ల శశాంక్, కొమురయ్య, మహిళా నాయకురాలు మీనుగు మనోహర,ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,శ్రీనివాస్,రాజు,దావా రాజిరెడ్డి,మణికంఠ,సదానందం,శ్రవణ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు



**చురకలు విలేఖరి వీణవంక మే 20 :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు ఉపయోగపడతాయని కరీంనగర్ జిల్లా పీసీసీ పరిశీలకులు,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నమిండ్ల శ్రీనివాస్,పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు.మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,వీణవంక,జమ్మికుంట,ఇళ్ళందకుంట మండలాల పరిధిలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండత బలమని,ఐక్యతతో పని చేసి విజయతీరాలకు చేరాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రతి మండలాల్లో బ్లాక్ కాంగ్రెస్, మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అభ్యర్తనలు తీసుకున్నామని, కిందిస్థాయిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్నంటేలా స్వాగత వేడుక

**-ఘనంగా ప్రారంభమైన పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు**
**-శాస్త్రోక్తంగా త్రికుండాత్మక హవనం**
**-కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య పట్టువస్త్రాలు**
**-తరలివస్తున్న కాశాయధారులు, భక్తులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి సన్నిధిలో పెద్ద హన్మాన్ జయంతి ఉత్సవాలను ఆలయ అధికారులు, ఆర్చకులు,వేద పండితులు మంగళవారం ఘనంగా ప్రారంభించారు . వైశాఖ బహుళ దశమి రోజున హనుమత్యంతిగా నిర్వహించడం కొండగట్టు దేవస్థానంలో ఆనవాయితీగా వస్తున్న నేపద్యంలో ఆలయ అర్చకులు మంగళవారం వేకువ జామునే స్వామి వారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు ఆచరించి, పంచామృతా లతో అభిషేకించి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు.అనంతరం ఆలయంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజాధి కార్యక్ర మాలు ఆచరించి వేద పండితులను సత్కరించిన అనంతరం ఉత్సవ మూర్తు లను యాగశాల ప్రవేశం చేయించారు. యాగశాలలో ఋత్వికులు, ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోకంగా త్రికుండాత్మక హవనాన్ని ప్రారంభిం చారు. యాగశాలలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి పుష్పాలతో సుందరంగా అలంకరించి స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రతిష్టింప చేశారు. ఆనంతరం ఉదయం స్వస్తిక్వచనము, రక్షాబంధనము, ఋత్విక్ వరణము, అరుణి మథనము, దేవతాహ్వానము, ఉత్సవ మూర్తుల యాగశాల ప్రవేశము, స్థాపిత దేవతారాధన, అగ్నిప్రతిష్ట, హవనము, స్వామివారికి అభిషేకాలు, సహస్ర నామార్చన.సాయంత్రం విష్ణ సహస్రనామ పారాయణము,స్థాపితదేవ తారాధన, బలిహరణము, సుందరాకండ పారాయణము,అమ్మ వారి సహస్రమామ కుంకుమార్చన, బలిహరణము, మంత్రపుష్ప నివేదన. ప్రత్యేక పూజాధికార్యక్రమాలు నిర్వ హించారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు శ్రీఆంజనేయ స్వామికి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నుండి నూతన పట్టువస్త్రాలు, ప్రసాదాలను తీసుకుచ్చిన భద్రాచలం దేవస్థానం ఆధికారులు, అర్చకులు కొండగట్టు అంజన్నకు అందజేశారు.

**కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య పట్టువస్త్రాలు...**

**కోలాటాలు.. మేళతాలాలు.. డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం..**

పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నుండి కొండగట్టు అంజనేయ స్వామికి తీసుకువచ్చిన పట్టువస్త్రాలు, ప్రసాదాలకు ఆలయ అధికారులు వినూత్న రీతిలో స్వాగతం పలికారు.కళాబృందాలు... కళాకారులచే నిర్వహించిన వివిధ కళారూపాలు, నృత్యాలు,కళాకారుల ప్రదర్శనల నడుమ స్వాగతి వేడుకలు అంబరాన్నంటాయా అన్నట్లు నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం తరపున భద్రచలం ఈవో రమాదేవి పట్టువస్త్రాలు, ప్రసాదాలు,ఇతర మర్యాదలు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంలు నూతన పట్టువస్త్రా లతో మంగళవారం ఆలయానికి రాగా, వై జంక్షన్ నుండి దేవస్థానం వరకు వివిధ కళారూపాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. 108 దీపాలతో, యక్షగానం, ఒగ్గుడోలుతో, బోనాలతో, కోలాటం, చెక్క భజన, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. జయంతి ఉత్సవాల సందర్భంగా వాహనపూజ స్థలం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించనున్నారు.

**తరలివస్తున్న అంజన్న స్వాములు..**

పెద్ద హనుమాన్ జయంతి ఉత్స వాలకు హన్మాన్ దీక్షాపరులు, భక్తులు పెద్ద ఎత్తున కొండగట్టుకు తరలివస్తు న్నారు.జగిత్యాల వైపు నుండి, కరీం నగర్ వైపు నుండి ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా కాలినడకన కొండగట్టుకు తరలివస్తున్నారు. మెట్ల దారి, ఘాట్ రోడ్డు, జెఎన్టియు మార్గాల నుండి జై శ్రీరాం... జైజై శ్రీరాం అనే నినాదాలు చేసుకుంటూ అంజన్న చెంతకు చేరుకుంటున్నారు.ఈ కార్యక్రమాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, ఇది శ్రీకాంత్ రావు, భద్రాచలం ఇది.రమాదేవి, స్థానాచార్యు లు కపిందర్, ప్రధానార్చకులు రామ కృష్ణ, జితేంద్రప్రసాద్,ఉప ప్రధానార్చ కులు చిరంజీవ స్వామి, అర్చకులు, వేద పండితులు, ఋత్వికులు, దీక్షాపరులు, భక్తులు, కళాకారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్....**

హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఆలయ పరిసరాలు, చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.

## ఆరవ రోజుకు చేరిన శ్రీ సరస్వతి పుష్కరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 20 :** మంథని నియోజక వర్గంలోని మహాదేవపూర్ మండలం కాలేశ్వరం లో జరుగుతున్న శ్రీ సరస్వతి పుష్కరాలు మంగళవారం ఆరో రోజుకు చేరుకు న్నాయి."కాళేశ్వర నివాసోవా,కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం"అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తు న్నారు.6వ రోజు కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసి పోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచ రించిన భక్తులు పునీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 6వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను,బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

**6వ రోజు...**

పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి. ఈ రోజు పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 6వ రోజైన మంగళవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.వివిధ రాష్ట్రాల నుండిఋషులు హాజరయ్యారు.

## టీబీ క్షయ వ్యాధిపై ఉచిత శిబిరం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 20 :** టిబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ అంజీత్ రెడ్డి ఆద్వర్యంలో టీబీ క్షయ వ్యాధిపై ఉచిత శిబిరం ఏర్పాటు చేశారు.ఈ మేరకు డాక్టర్ అంజిత్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించి అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్సరెలు నిర్వహించి పలితాలు వెంటనే తెలుపుతామని మాట్లాడారు. వీరిలో ఎక్కువగా 60సంవత్సరల పైబడిన వృద్ధులు పొగ త్రాగడం,ఆల్కహాల్ సేవించేవారు, పొగాకు తినేవారు డయాబెటిస్ ఉన్నవారై పూర్వం టీబీ మందులు వాడి వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులు అందిస్తామని తెలిపారు.దీనికి సంబంధించిన 93 టీబీ శాంపిల్స్ ను కోరుట్లకు పంపినట్లు ఈ వందరోజుల కార్యాచరణలో అన్ని సబ్ సెంటర్లో శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిబి వైద్యాధికారి సూపర్వైజర్ ఆంజనేయులు, ఎంఎల్హెచ్పి అఖిల,సూపర్వైజర్ ప్రభావతి,అచ్యుత్ రావు,ల్యాబ్ టెక్నిషన్ సతీష్ , ఏఎన్ఎం ప్రియదర్శిని, ఆశకార్యకర్తలు నీరజ,మంజుల, మమత,వాణి పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20 :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివేం దుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం గీత నగర్లోని ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల వేసవి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝ మాట్లాడుతూ పిల్లలు గణితం,ఏఐ టూల్స్లో వెనుక పడకుండా వినూత్న పద్ధతులలో వారికి అర్థమయ్యేలా బోధన సాగించాలని అన్నారు.నూతన బోధన పద్ధతులు, పిల్లలకు బోధించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థులు రెగ్యులర్గా పాఠ శాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యా యులు ఫాలో అప్ చేయాలని అన్నారు. పిల్లల గణిత పరిజ్ఞానం పై అధిక దృష్టి సారించాలని, వెనుకబడిన విద్యార్థుల పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని అన్నారు.



పిల్లలతో గణితం లోని వివిధ కాన్సెప్ట్ ల పై ఎక్కువ ప్రశ్నలు అభ్యాసన చేయించాలని, వివిధ సమస్యలను ఎలా సాల్వ్ చేయాలో విద్యార్థులు స్వయంగా ప్రయత్నించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ విద్యార్థులు ఇంటర్లో అధికంగా వైఫల్యం చెందుతున్నారని, విషయ పరిజ్ఞానంలో ముందస్తు నుంచి విద్యార్థులను బలోపే తం చేస్తే వైఫల్యాలను నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు.హిస్టరీ,సివిక్స్, రాజ్యాంగంలో ముఖ్యమైన ఆర్టికల్స్, జియోగ్రఫి,ఎక్నామిక్స్ సబ్జెక్టులో ముఖ్య మైన అంశాలను విద్యార్థులకు సులువు గా అర్థమయ్యేందుకు పాటించాల్సిన బోధన పద్ధతుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు.విద్యాశాఖలో ఒకే రోజు మార్పు సాధ్యంకాదని, నిర్వి రామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు.టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని,నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని, మంచి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలోని ఉపాధ్యాయు లకు 5రోజులపాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై గణిత , సోషల్ ఉపాధ్యాయులు,మండల రిసోర్స్ పర్సన్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశు ద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధనరావు, సంబంధిత విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

